క్లుప్తంగా

భగీరథ నీరు వృథా



నేరడిగొండ: మిషన్ భగీరథ ద్వారా ఆయా గ్రామాలకు మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. మండల కేంద్రం నుంచి వడూర్‌కు వెళ్లే రహదారి పక్కన భగీరథ పైపు లీకేజీ కావడంతో నీరు వృథాగాపోతోంది. ఆ నీరంతా రోడ్డుపై చేరడంతో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు మరమ్మతు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అంతర్రాష్ట్రకుస్తీ పోటీలు



తలపడుతున్న మల్లయోధులు

బజార్‌హత్నూర్: హోలీ సందర్భంగా మండల కేంద్రంలో అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలను సర్పంచ్ పరచ లావణ్యసాయన్న ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఫైనల్‌లో మహారాష్ట్రలోని పర్బనికి చెందిన మల్లయోధుడు షిండేకర్ రాంజీపై అర్ధపూర్‌కు చెందిన మల్లయోధుడు గేవెండికర్ శంబాజీ విజయం సాధించారు. రూ.40 వేల నగదు బహుమతులు అందజేశారు. సర్పంచ్ పరచ లావణ్య సాయన్న, ఉపసర్పంచ్ చట్ల విలాస్, ఏఎస్సై ధరంసింగ్, చట్ల నందకుమార్, దీసి రమణ, చట్ల ఉత్తం, దీసి విజేందర్, వినిల్, వార్ని రమణ, కిషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

బేల: మండల విద్యుత్ వినియోగదారులు ప్రతినెల సకాలంలో బిల్లులు చెల్లించాలని ట్రాన్స్‌కో ఏఈ సంతోష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాప్యం చేస్తే జరిమానాలు, అదనపు చార్జీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రూ.వెయ్యి పైబడి ఉన్న బిల్లులు ఉన్న విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తామన్నారు. మరింత పెండింగ్ బిల్లులు ఉన్నట్లెతై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

నేడు వేడుకగా మహిళా దినోత్సవం

కైలాస్‌నగర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జనార్దన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని హమాలీవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వివరించారు.

ఘనంగా బీరప్ప ఉత్సవాలు



ఇంటింటి జోగు కార్యక్రమంలో భక్తులు

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో బీరప్పదేవుని ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఇంటింటా జోగు కార్యక్రమం నిర్వహించడంతోపాటు రాత్రి బోనాలు సమర్పించారు. కరీంనగర్ జిల్లా బీర్ల పూజారి అమరగొండ భిక్షపతితోపాటు తిరుపతి, బండారి శ్రీనివాస్, బైరి మల్లేశ్ కళాబృందం సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ది నర్సయ్య, పెద్ది బీరయ్య, పెద్ది మల్లేశ్, నర్సయ్య, రమేశ్, బీరయ్య, తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ నాటిక ప్రదర్శన



నాటిక ప్రదర్శనలో కళాకారులు

తానూరు: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ప్రాగణంలో సోమవారం ఎల్లమ్మ నాటిక ప్రదర్శన నిర్వహించారు. నూతన ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆవరణలో గురువారం వరకు ఎల్లమ్మ నాటిక ప్రదర్శిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం సమీప గ్రామాల హాజరయ్యారు.

ఘనంగా హోలీ వేడుకలు



బైక్‌లతో యువతుల సందడి



బేల: శివాజీ చౌరస్తాలో..



జైనథ్: ఎమ్మెల్యే రామన్నకు రంగులు పూస్తూ..



సిరికొండలో..



ఇచ్చోడ: పోలీస్‌స్టేషన్‌లో సీఐ నైలుతో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ ప్రీతంరెడ్డి తదితరులు



కేరింతలు కొడుతున్న యువతులు



ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ..

జిల్లావ్యాప్తంగా మంగళవారం హోలీ వేడుకలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ సందడి చేశారు. మహిళలు, యువకులు రంగులు పోసుకుంటూ నృత్యాలు చేశారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఆదివాసీలు సంప్రదాయ నృత్యాలు చేస్తూ వేడుకలను జరుపుకొన్నారు. రైతులు తమ పొలాలకు వెళ్లి ఆరాధ్య దేవతలకు గుడాలను నైవేద్యంగా సమర్పించారు. పొలం చుట్టూ గుడాలు చల్లుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తాంసి: పొన్నారి వద్ద యువతీ, యువకుల సందడి



ఆదిలాబాద్‌టౌన్: సంబరాల్లో చిన్నారులు



నేరడిగొండలో..



హోలీ సంబరాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, బీజేపీ నాయకులు



హోలీ వేడుకల్లో మాజీ ఎంపీ గోడం నగేశ్



సంబరాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి



నార్నూర్: తాడిహత్నూర్‌లో రంగులు చల్లుకుంటున్న యువకులు



తలమడుగు: చిన్నారులు రంగులు చల్లుకుంటూ..



బోథ్: వేడుకల్లో పాల్గొన్న బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దశరథ్



రుయ్యడిలో హోలీ వేడుకల్లో విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి, తదితరులు



ఆదిలాబాద్‌టౌన్: హోలీ వేడుకల్లో పాల్గొన్న న్యాయవాదులు



లఖంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులతో కలిసి హోలీ ఆడుతున్న జీసీడీవో ఛాయ



రాజురలో పాల్గొన్న జెడ్పీటీసీ అనిల్ జాదవ్

ఆటలతోనే సంపూర్ణ ఆరోగ్యం

- మైదానంలో సాధన తప్పనిసరి
- మానసిక ఒత్తిడి దూరమవుతుందంటున్న వైద్యనిపుణులు



ఆటలాడుతున్న విద్యార్థులు (ఫైల్)

నేరడిగొండ: ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా దృఢత్వంతోపాటు మానసికంగా ఆరోగ్యం పెంపొందుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. ఆధునిక కాలంలో శారీరక శ్రమకు దూరమై అనేక మంది 30 ఏళ్లకే అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారు. పాఠశాల స్థాయిలో చదువుతోపాటు కొంత సమయం మైదానంలో ఆటలకు కేటాయించాలని విద్యార్థులకు సూచిస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, గిరిజన, ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు ఆటలపై దృష్టిసారించి సత్తాచాటాలని పేర్కొంటున్నారు. మైదానంలో ఆటలు ఆడటం ద్వారా మానసిక ఒత్తిడిదూరం కావచ్చని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

సామర్థ్యం పెంపు..



విద్యార్థుల్లో సామర్థ్యం పెంపునకు ఆటలు దోహదపడతాయి. మైదానాల్లో పరుగు తీయడం ద్వారా సమస్యలపై పోరాడేతత్వం అలవడుతుంది. పోలీసు శాఖలోకి రావాలనుకునే వారు తప్పనిసరిగా మైదానంలో సాధన చేయాలి.

– సాయన్న, ఎస్సై, నేరడిగొండ

ఆటలు ఆడాలి



పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు పోటీపడి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. ఖాళీ సమయంలో ఆటలు ఆడాలి. దీని ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారు.

– ఎండీ సద్దాం, పీహెచ్‌సీ వైద్యాధికారి, నేరడిగొండ

జాబితాలో మీ పేరుందా..?

- ముందస్తు ఓటు పరిశీలన చేసుకుంటే మేలు

నేరడిగొండ: ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకం. పాలకులను నిర్ణయించే ఆయుధం. చాలామంది ఓటరు జాబితాలో తమ పేరు ఉందో.. లేదో చూసుకోవడం లేదు. ఎన్నికలొచ్చినప్పుడు చూసుకుందాం అనే ధోరణిలో ఉంటున్నారు. ఎన్నికల సమయంలో తమ పేరు లేకపోయేసరికి కంగారు పడుతున్నారు. కొత్త సాంకేతికత ఆధారంగా వివిధ యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో తమ ఓటు ఉందో లేదో తెలుసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. పేరు లేకుంటే మళ్లీ నమోదు చేసుకునే వీలుంటుంది.

స్థానికంగా లేకుంటే తొలగించే అవకాశం..

ఓటరు జాబితాలో ఒక్కసారి పేరుంటే ఎప్పటికీ ఉంటుందనుకుంటే పొరపాటే. నమోదు, మార్పులు, చేర్పులు వంటి ప్రక్రియలు నిరంతరం కొనసాగుతుంటాయి. స్థానికంగా లేనివారి పేర్లను బీఎల్వోలు తొలగిస్తుంటారు. కొన్నిచోట్ల రాజకీయ సమీకరణాలు, గెలుపోటముల వ్యవహారంలో కొందరి ఓట్లను వివిధ కారణాలతో తొలగిస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అందుకే ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి. ఇందుకోసం కార్యాలయాల వరకు వెళ్లక్కర్లేదు. చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు..

ఇలా తెలుసుకోవచ్చు...

- గూగుల్ సెర్చ్‌లోకి వెళ్లి ఠీఠీఠీ. ఛ్విస్ఫి.్ఛఛిజీ. ఃజీఛి. జీ వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. వెంటనే ఎన్నికల సంఘానికి సంబంధించిన వెబ్ పేజీ ప్రత్యక్షమవుతుంది.
- సెర్చ్ యువర్ నేమ్ ఇన్ ఓటర్‌లిస్ట్ ఆప్షన్ క్లిక్ చేయాలి. అప్పుడు అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకొని పేరు ఆధారంగా లేదా ఓటరు ఐడీ ఆధారంగా వివరాలు నమోదు చేసేలా ఉన్న రెండు ఆప్షన్లలో నుంచి ఒకదాన్ని ఎంపిక చేసుకోవాలి.



- ఇలా కాకుండా నేషనల్ ఓటరు సర్వీసు పోర్టల్ (ఎన్‌వీఎస్‌వీ)లోకి వెళ్లి తెలుసుకోవచ్చు.

కొత్త వారికి..

ఈ–ఎపిక్ అవగాహన పత్రంతోపాటు డిజిటల్ విధానంలో కార్డును కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది.

- ప్రత్యేక ఓటరు నమోదులో తమ పేర్లను నమోదు చేసుకున్న నూతన ఓటర్లు వీటిని పొందడానికి అవకాశం ఉంటుంది.
- ఓటర్లు తమ ఈ–ఎపిక్‌లను ఓటరు హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ లేదా ఠ్వోటఠౌట్ట్స. ్ఛఛిజీ. జౌౌ. జీ, ఽఠిటఽ జీ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇందులో లాగిన్ అయి ఎపిక్ నంబర్ లేదా ఫారం నంబర్ పొందుపర్చాలి. అనంతరం ఫోన్‌కు వచ్చిన ఓటీపీ ఆధారంగా ఓటరు కార్డు పొందవచ్చు.

మెస్‌చార్జీలు పెరిగేనా..?

- 25 శాతం పెంపునకు మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు



ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్‌రూరల్: సంక్షేమ వసతిగృహాల్లో ఉండి ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెస్‌చార్జీలు 25 నుంచి 35 శాతం పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వీటిని పెంచాలని ప్రభుత్వానికి సూచించింది. రాష్ట్ర ఆర్థికమంత్రి టి.హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన భేటీలో సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. సీఎం కేసీఆర్ పరిశీలన అనంతరం ఆమోదం లభిస్తే వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది.

2017లో ధరలు అమలు..

వివిధ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు 2017లో ఖరారు చేసిన ధరల ప్రకారం పిల్లలకు మెనూ అమలు చేస్తున్నారు. మెస్‌చార్జీలు పెంచాలని పలుమార్లు విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, ప్రతిపక్షాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇటీవల పెంపుదల విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మెస్‌చార్జీలు పెరిగితే నాణ్యమైన భోజనంతో అందుతుందన్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 48 ఆశ్రమ పాఠశాలలు, 10 పోస్టుమెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి. బీసీ సంక్షేమ శాఖ పరిధిలో ఏడు పోస్టు మెట్రిక్ మరో ఏడు ప్రీమెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి. దళిత సంక్షేమ శాఖ పరిధిలో 19 ప్రీమెట్రిక్, 3 పోస్టు మెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి.

చార్జీల పెంపుతో వీరికి ప్రయోజనం

ప్రభుత్వం మెస్‌చార్జీలు పెంచితే సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులు, విద్యా శాఖ పరిధిలోని కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు వర్తించనుంది. అలాగే డే స్కాలర్ విధానంలో చదువుతున్న పోస్టు మెట్రిక్ విద్యార్థుల డైట్‌చార్జీలు సైతం పెరగనున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 48 ఆశ్రమ పాఠశాలు, 10 పోస్టుమెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి. బీసీ సంక్షేమ శాఖ పరిధిలో ఏడు పోస్టు మెట్రిక్ మరో ఏడు ప్రీమెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి. దళిత సంక్షేమ శాఖ పరిధిలో 19 ప్రీమెట్రిక్, 3 పోస్టు మెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి.

జిల్లాలో వసతి గృహాలు

శాఖ	ప్రీమెట్రిక్ విద్యార్థులు	పోస్టుమెట్రిక్ విద్యార్థులు
బీసీ	465	495
సోషల్ వెల్ఫేర్	1100	300
గిరిజన సంక్షేమ	48,000	1,000

ప్రస్తుత చార్జీలు

తరగతి	ప్రస్తుత	ప్రతిపాదన
3 నుంచి 7 వరకు	950	1,200
8 నుంచి 10 వరకు	1,100	1,400
ఇంటర్ నుంచి పీజీ	1,500	1,875

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

ప్రస్తుతం అమలవుతున్న మెస్‌చార్జీలు సరిపోవడం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహాల్లో ఉండి చదువుతున్న విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచాలని గతంలో ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించాం. ఇటీవల మెస్‌చార్జీలు పెంచుతామని మంత్రి ఉప సంఘం నిర్ణయం తీసుకుంది. మెస్‌చార్జీలు పెరిగితే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుంది.

– గోడం గణేశ్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు

శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల శోభాయాత్ర

నేరడిగొండ: మండలంలోని వడూర్‌లో శ్రీ సీతారామచంద్రస్వామి, లక్ష్మణ, హనుమాన్, శివపంచాయతన, పంచముఖి హనుమాన్, యంత్ర, విగ్రహ, శిఖర, ధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలను బాజభజంత్రీలతో గ్రామస్తులందరు కలిసి శోభాయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమాలను బుధ, గురువారాల వరకు నిర్వహించనున్నట్లు పురోహితుడు ఎల్కూచి శ్రావణ్‌కుమార్ జోషి తెలిపారు. సర్పంచ్ గాదె సమత, బోథ్ ఏఎంసీ డైరెక్టర్ ఉప్పు పోశెట్టి, వీడీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కళ్లెం రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు

కంకరతేలిన రోడ్డు



బేల: మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని గణేశ్‌పూర్ గ్రామం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయపూర్ తాండ గ్రామానికి ఉన్న మెటల్ రోడ్డు అధ్వానంగా మారింది. కంకర తేలి రోడ్డంతా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.